## ఆమెనా భంగిమలో చూస్తుంటే, ఓ అందమైన శిల్పం...

# ఏకాంతవేళ

శ్రీధర శ్రీరామకృష్ణ


ప్రకాష్ వాచీ చూసుకోవటం అది పదోసారి. అప్పటికే అతను గదిలోకి వచ్చి అరగంటపైన అయింది. రెండు నిముషాలకోసారి వాచీకేసి, డోర్ కేసి చూస్తున్నాడతను అసహనంగా. 'త్వరగా శ్రీలక్ష్మిని లోపలికి పంపిస్తే వాళ్ళ సొమ్మేంపోయిందట. శ్రీలక్ష్మిని ఆటపట్టిస్తూ, కాలహరణం చేస్తున్న అమ్మలక్కలపై ఎక్కడలేని కోపం ముంచుకొచ్చిందతనికి.

అమ్మలక్కల గుసగుసలూ, నవ్వులూ మాత్రం వినపడుతున్నాయ్. పందిరి మంచానికి వేలాడ దీసిన మల్లెపూల దండలూ, స్టూలుపై వెలిగించి పెట్టిన అగరవత్తులూ సువాసనలను వెదజల్లుతూ అదోరకమైన మత్తును కలగజేస్తున్నాయ్. ఇంతలో తలుపులు తెరమకున్న వప్పుడు, అమ్మలక్కల నవ్వులూ వినిపించాయ్. తలతిప్పి చూసాడతను. తలుపులు దగ్గరగా వేస్తూ, ఓ చేత్తో పాలగ్లాసుతో దర్శనమిచ్చింది శ్రీలక్ష్మి. ఆమె అచ్చం మహాలక్ష్మిలా ఉంది. ఆమెనా భంగిమలో చూస్తుంటే ఓ అందమైన శిల్పాన్ని, ఒక అపురూపమైన కళాఖండాన్ని చూస్తున్నట్లుంది. ఆమెను ఆపాద మస్తకం చూడసాగా డతను. ఆమె శరీరంలోని ప్రతీ అవయవం క్రొత్త అందాల్ని సంతరించుకున్నట్టు కనపడు తోందతని కళ్ళకు. కట్టుకున్న తెల్లచీరెలో పాలరాతి శిల్పంలా వెలిగిపోతోందామె. ఆమె తొడుక్కున్న జాకెట్టు ఒంటికి పూసినట్టు ఉంది. అందులో నుంచి పైటచాటున దోబూచులాడే ఆమె యవ్వనపు పొంగులు అతనిలో శతకోటి కోరికల్ని రేపుతున్నాయ్. ఆమె నుదుటనున్న తిలకంపై వెలుగు ప్రసరింపబడి, క్రొత్తకాంతితో మెరుస్తోంది. దాని క్రిందనున్న కుంకుమ బొట్టు ఆ తిలకపు బొట్టుకీ, మొత్తం ముఖానికీ సంపూర్ణ సౌందర్యాన్ని ప్రసాదిస్తోంది. దేవ లోకాల నుంచి దిగివచ్చిన దేవకన్యలా ఉన్న ఆమెను చూస్తుంటే తనున్నది దేవలోకంలోనా లేక పడక గదిలోనా అన్న అనుమానం కలిగిందతనికి. నెమ్మదిగాలేచి దగ్గరగా వెళ్ళాడతను. తలుపు గడియ వేసాడు వప్పుడు కాకుండా. నేలచూపులు చూస్తూ, బొటన వేలితో నేలమీద మీటుతున్న ఆమెను మరొక్కసారి చూసి నడుముపై చేయివేసాడు. ఆ తొలిస్పర్శ ఇద్దరి తనువులకూ మధురమైన అనుభూతిని కల్గించింది. ఆమెను నెమ్మదిగ నడిపించుకుంటూ మంచం దగ్గరకు తీసుకువెళ్ళాడు. ఆమెచేతిలో ఉన్న పాల గ్లాసును అందుకుని ప్రక్కనే ఉన్న స్టూలుపై పెట్టాడు. సున్నితంగా భుజాలు పట్టుకుని మంచం మీద కూర్చోబెట్టాడు. అతను ఆమెకేసి చూస్తున్నాడు. ఆమె నేల చూపులు చూస్తోంది. ఓ నిముషం పాటు ఆగదిలో ప్రశాంతత ఆవరించుకుంది. 'నీ పేరేమిటి'. అడిగాతను ఆమె బుగ్గలను వేలితో స్పృశిస్తూ మౌనంగా కూర్చుందామె. 'మాటలు రావా' అన్నాడతను మళ్ళీ, ఆమె ముఖానికి తన ముఖం ఆనిస్తూ. 'నాపేరు మీకు తెలియదా!' మంద్రస్థాయిలో వీణాతంత్రుల్ని మీటుతున్నట్టుంది ఆమెగొంతు. 'నీ కంఠం నుంచి ఒకసారి వినాలని' చిరునవ్వు నవ్వుతూ సమాధాన మిచ్చాడతను. 'శ్రీలక్ష్మి' మరోసారి వీణానాదం వినిపించింది.

'ఏదైనా మాట్లాడు'

'ఏం మాట్లాడను'

'ఏదో ఒకటి, ఆమెను దగ్గరకు తీసుకుని తన బాహువుల్లో బంధించాడు. ఆమెకూడా అతన్ని



# ఓ అపురూప కళాఖండం... కళ్ళ ు కదులుతున్నట్లుగా...

హత్తుకుపోయింది. ఓ క్షణకాలం చలనంలేని శిల్పాల్లా ఉండిపోయిరిద్దరూ. ఆమెను నెమ్మదిగా మంచంపై పడుకోబెట్టి, ఆమె ప్రక్కనే అతను పడుకున్నాడు. 'లైటు తీసేయమంటావా!' అడిగాడతను ఆమె అధరామృతాన్ని రుచిమాస్తూ. 'మీ ఇష్టం' అందామె మత్తుగా. 'ఈ తొలిరాత్రి అనుభవాన్ని మన జీవితంలో మరపురాని మధురానుభవంగా మార్చుకోవాలి' అన్నాడతను ఆమె పెదవుల కదలికను బంధిస్తూ. మొదటగా ఆమెచీర ఆగది మూలకు చేరింది. దానికి తోడుగా జాకెట్టు, ఇతర ఆచ్ఛాదనలు కూడా. మంచం ప్రక్కనే, చేతికందేట్టు ఉన్న స్విచ్ ఆఫ్ చేసాడతను. నైటు బల్బునుంచి వెలువతే నీలిరంగు వెలుతురు బంగారపు ఛాయలోనున్న ఆమె శరీరంపై పడి సహజమైన

అందానికి మరింత అందాన్ని ... ఇద్దరి ... త్తుకు మధ్యా గాలి కూడా చొరబడ తే ... ఆమె పోయారిద్దరూ. అతని ... కి వింత శరీరాన్నంతటినీ స్పృశిస్తున్నాయి ... ట్టులోకి వింత అనుభూతులు పొందు ... గిపోతూ, వేళ్ళు పోనిచ్చి నిమురుతూ, ... త్సాహాన్ని అతనికి మరింత ఉత్సా ... నిశ్వాసాలు కల్గిస్తోందామె. వేడి

మొదలయ్యాయి. ఇద్దరికీ అది నిజంగా తొలిరాత్రే కావటంతో ఏంచేయాలో ఇదమిద్ధంగా తెలియని అయోమయం, ఏదో చేసేయాలన్న తపనతో కూడిన ఆత్రుత ఇద్దరిలోనూ కన్పిస్తోంది. నైటుబల్బు, కళ్ళప్పగించి మాస్తుంటే, మల్లెపూలు మత్తైన సువాసన నందిస్తూంటే, అగరొత్తులు కాలిపోతూ పరిమళాలను వెద జల్లుతుంటే ఒకరిలో ఒకరు ఐక్యమై పోవాలని తాపత్రయ పడుతున్నా రిద్దరూ.



కాసేపటికి అగరువత్తులు మసి అయిపోయాయి. అవి అందించిన సువాసన మాత్రం గదిలోనే తారట్లాడుతోంది. కాసేపయ్యాక గదిలో లైటు వెలిగింది. ఇద్దరి శరీరాలపై స్వేద బిందువులు వింతగా మెరుస్తున్నాయ్. ఇద్దరి ముఖాల్లోనూ సంతృప్తి ఛాయలు ప్రస్ఫుటంగా కన్పిస్తున్నాయ్. ఓ రెండు నిముషాల తర్వాత చీరను శరీరానికి చుట్టుకుని పైకి లేచిందామె. పాలగ్లాసు తీసి అతనికి అందించింది.

'నువ్వుసగం తాగి నాకియ్యి' అన్నాడతను

'మీరు తాగి నాకివ్వండి'

'నీ పెదవులనుంచి ఉద్భవించే అమృతాన్ని నేను రుచిమాడద్దూ!'

'మాసారుగా!'

'పాలతో కలిస్తే ఇంకెంత మధురంగా ఉంటుందోనని'

చిరునవ్వు నవ్విందామె, గ్లాసులోని పాలను కొద్దిగా తాగి, గ్లాసును అతని నోటికందించింది. ఆమె అందాలను కళ్ళతో జుర్రుకుంటూ కొద్దిగా పాలు తాగాడతను. ఐదారుసార్లు గ్లాసు వాళ్ళిద్దరి చేతులూ మారింది. స్టూలుపై పళ్ళెంలోనున్న ద్రాక్షలూ, ఆపిల్స్, స్వీట్సూ మరి మా మాటేమి టన్నట్లు మాస్తుంటే 'మీపని తర్వాత పడతాం అన్నట్లు ఓ మాపు విసిరి ఒకరి ప్రక్కకు మరొకరు చేరారు. మొదటి రాత్రిలో ఉన్న ఆనందం ఏమిటో ఇద్దరికీ బోధపడుతోంది. కొంచెం సమయాన్ని కూడా వృధా చేసుకునే ఉద్దేశ్యం వాళ్ళిద్దరికీ లేదు అనటానికి నిదర్శనం మళ్ళీ గుడ్లప్పగించి మాస్తున్న నైటుబల్బు. ఇద్దరికీ స్వర్గలోకంలో విహరిస్తున్నట్లు వింత అనుభూతి, స్వర్గపుటంచులకు చేరుకోవాలన్న తపన కల్గుతుంటే ఏకాగ్రతతో ఇద్దరూ సుఖాల్ని పంచుకుంటున్నారు.

చంద్రుడు మూటా ముల్లె సర్దుకుని ఇంటికి పోవటానికి సన్నద్ధు డవుతుంటే కోళ్ళు తొలికోత కూయటానికి గొంతు సవరించు కుంటుంటే, ఇద్దరూ యుద్ధంచేసి అలసి పోయిన సైనికుల్లా నిద్ర కుప్రక్రమించారు. ఒకరి ఒంటి నుంచి వెలువడే స్వేదం మరొకరిని తడిపేస్తోంది పైన ఫేన్ తిరుగుతున్నా.

★ ★ ★

'ఇవాళ సాయంత్రం నేను వెళ్ళిపోతున్నాను' అన్నాడతను నెమ్మదిగా

'మళ్ళీ ఎప్పుడొస్తారు' అడిగిందామె

'ఒకనెలలో ఇల్లు మాసాక వచ్చి నిన్ను తీసుకెళతాను'

'నిజంగా!'

'నీ మీదొట్టు. మరినాకు బహుమతి' బుగ్గ మాపిస్తూ అన్నాడతను

'ఫీ పోండి' అందామె సిగ్గుతో చిరునవ్వు నవ్వుతూ.

"అయితే నేనివ్వాళ ఊరు వెళ్ళేదాకా నిన్ను చూస్తూ కూర్చోవటంతప్ప ఏమీచేయటానికి కుదరదన్నమాట..."

"...తప్పదుగా మరి"

'పోతానులే సాయంత్రం. ఆ తర్వాత నెలరోజుల దాకా నిన్ను బహుమతు లివ్వమని అడిగేవాళ్ళు ఉండరు. నువ్వు ఇవ్వాల్సిన అవసరమూ ఉండదు' అంటూ ఆమెను దగ్గరకు తీసుకోబోయాడతను.

'ఎవరైనా మాస్తారండి'

'మాడనివ్వండి. మనదేం పోతుందండి' అన్నాడతను కొంటెగా

'మీరు మరీ చిలిపివారు' అందామె దూరంగా జరుగుతూ

'మీరు మరీమొండివారు' అన్నాడతను ఆమె చెయ్యి పట్టుకుంటూ

'మీరు అంతటితో ఆగుతారని నాకు నమ్మకం లేదు, నేనివ్వను' అందామె చిరుకోపం నటిస్తూ

'నేను అంతటితో ఆగగలనని నాకూ నమ్మకంలేదు. నువ్వివ్వకపోతే నా బహుమతి నేనే తీసేసు కుంటాను' అన్నాడతను ఆమెకు దగ్గరగా జరుగుతూ.

'ఇక్కడకాదు. మనరూమ్‌కు వెడదాంరండి' ఇద్దరూ రూమ్ వేపునడిచారు. అక్కడ కేరం బోర్డు ఆడుకుంటున్న పిల్లల్ని చూసేసరికి ఎక్కడలేని కోపం, చిరాకూ పుట్టుకొచ్చాయి.

'మధ్యాహ్నం భోజనాలు కాగానే కేరం బోర్డులూ, గూటీ బిళ్ళలూ ఏమిట్రా! కాసేపు పడుకో కూడదూ!' కసిరాడతను పిల్లల్ని.

'మాకు నిద్ర రావటం లేదు. అయినా మేం ఆడుకుంటుంటే నీదేం పోయింది మామయ్యా!' అన్నాడొక కుర్రాడు కాయిన్స్ పేరుస్తూ.

శ్రీలక్ష్మి కిసుక్కున నవ్వింది. ప్రకాష్‌కి ఒళ్ళు మండిపోయింది.

నాదేం పోయిందో ఈ వెధవ పిల్లలకేం తెల్సు' తనలో తనే గొణుక్కున్నాడు.

'ప్రక్కరూమ్ కెళతాంనడు' అన్నాడతను నెమ్మదిగా

శ్రీలక్ష్మి అతన్ని అనుసరించింది.

'రారా! తమ్ముడూ. నీకొచ్చిన ప్రెజంటేషన్స్ అన్నీ విప్పుతున్నాం. రావమ్మా మరదలా కూర్చో' అంది ప్రకాష్ అక్క పాకెట్లు విప్పటంలో నిమగ్నమైపోతూ.

'అవికూడా ఇప్పుడే మాసు కోవాలికామోసు. రేపుతను వెళ్ళిపోయాక మాసుకో కూడదూ!' అతనికి చిరాకు పెరికిపోయింది.

శ్రీలక్ష్మి కిసుక్కున మరోసారి నవ్వింది.

ప్రకాష్ కోపంగా గదిలోంచి బయటకు నడిచాడు. వెనకాలే అతని శ్రీమతీనూ మరోరూమ్‌లో ప్రకాష్ తండ్రి, అతని తల్లీ పెళ్ళి ఖర్చు తాలూకు లెక్కలు మాసుకుంటున్నారు. వంటగదిలో మధ్యాహ్నం టీ, టిఫిన్‌లు సమకూర్చే ప్రయత్నంలో ఉన్నారతని వెదిళ్ళూ, మేనత్తానూ.

'ఈ ఇంట్లో మనకి ఏకాంత స్థలం దొరికే చచ్చేట్టులేదు. మేడపైకి వెడదాం' అన్నాడతను ముందుకు నడుస్తూ. శ్రీలక్ష్మి అతన్ని ఫాలో అయింది.

ప్రక్కింటి మేడపై పిల్లలు ఆడుకుంటున్నారు. మరొక ప్రక్క మేడపై ఓ ముసలాయన పూలమొక్కల కుండీలు సర్దుతున్నాడు. ఆయనోసారి వీళ్ళవేపు మాసి, చిరునవ్వు నవ్వుకుని తనపనిలో నిమగ్నమై పోయాడు. దూరంగా ఇంకో ఇంటి మేడమీద కిటికీలోంచి వీళ్ళవైపే గుడ్లప్పగించి మాస్తున్నాడో పదిహేడేళ్ళ కుర్రాడు.

'ఈ ప్రపంచంలో మనకి ఎక్కడా ఏకాంత స్థలం దొరికేట్టులేదు' అన్నాడతను విరాగ్గా. శ్రీలక్ష్మి మరోసారి చిరునవ్వు నవ్వింది.

'నువ్వు బాత్రూమ్‌లోకినడు. తర్వాత నేన్నెమ్మదిగా ఎవరూ మాడకుండా వస్తాను'



అన్నాడతను ఏదో ఉపాయం స్ఫురించిన వాడిలా.

'బాత్రూమ్ దగ్గరున్న కొబ్బరిచెట్ల క్రింద మీ తాత గారు కుర్చీ వేసుక్కూర్చుని పేపరు చదువు కుంటున్నారు' అందామె క్రిందకు దృష్టి సారిస్తూ

'అయితే నేనివ్వాళ ఊరు వెళ్ళేదాక నిన్ను చూస్తూఊర్కోటం తప్ప ఏమీ చేయటానికి కుదరదన్న మాట' అన్నాడు.

'తప్పదుగా మరి!' అందామె మేడ మీంచి కిందకు దిగుతూ

ఈలోపు ఆమెను ప్రకాష్ తల్లి పిలవటంతో ఆమె అతన్ని విడిచివెళ్ళి పోయింది.

ఆ తర్వాత నాలుగు గంటలకాలం అసహనంగా గడిపేసా డతను.

'ట్రైను ఎన్నింటి కన్నావురా!' అడిగాడు ప్రకాష్ తండ్రి

'తొమ్మిదీ ఇరవైకి'

'ఏమేవ్ వీడికి భోజనంపెట్టు. అమ్మా శ్రీలక్ష్మి! వీడి బట్టలు సర్దమ్మా!' అంటూ పురమాయించా రాయన

ప్రకాష్ వెళ్ళిపోతున్నడంటే శ్రీలక్ష్మికి బాధగానే ఉంది.' ఒక పదిరోజుల క్రితం వరకూ ఎవరి కెవరో, పదిరోజుల సాంగత్యంలో, పరిచయంలో ఇద్దరి మధ్యా ఎంతగా అనుబంధం పెనవేసుకు పోయిందో' అనుకుందామె.

భోజనం అయిందనిపించి, అందరికీ పేరు పేరునా వెళ్ళొస్తానని చెప్పి, బయటకు నడిచాడతను. సూట్ కేస్‌తో శ్రీలక్ష్మి గుమ్మం వరకూ వెళ్ళింది.

'వెళ్ళొస్తాను' అన్నాడతను చిరునవ్వుతో

'త్వరగా వస్తారుగా!' ఆమె మాటల్లో బాధవుంది, బేల తనం ఉంది, అభ్యర్ధనా ఉంది.

'తప్పకుండా!' అన్నాడతను ఆమె చేతిలోని సూట్ కేస్ తీసుకుంటూ. అతనివేళ్ళు ఆమెవేళ్ళని సుతారంగా స్పృశించాయ్. అతను కనుమరుగై పోయేంత వరకూ గుమ్మం దగ్గరే నుంచుందామె.

తర్వాత ప్రకాష్ అక్క, చెల్లెళ్ళు పిలిస్తే లోపలికి వెళ్ళి, వాళ్ళతో కల్పిభోంచేసి, వాళ్ళతో కబుర్లు చెబుతూ కూర్చుంది. ఆమెనింకా ప్రకాష్ తలపులు వీడలేదు. ఇంతలో పిల్లలు బిలబిలమంటూ లోపలికి పరుగెత్తుకుంటూ వచ్చారు. 'ప్రకాష్ మామయ్య వచ్చేసాడోచ్' అంటూ ఓ కుర్రాడు అరిచాడు. ప్రకాష్ నెమ్మదిగా లోపలికి వచ్చాడు. శ్రీలక్ష్మి అతని చేతిలోని సూట్ కేస్ అందుకుంది.

'ఏరా! వచ్చేసావేరా అబ్బాయ్!' అడిగాతని తండ్రి లోపల్నుంచి ముందుగదిలోకి వస్తూ.

'ట్రైను దాటిపోయింది నాన్నా!' అన్నాడతను నెమ్మదిగా

'అదేవిట్రా. గంట ముందుగానే బయలు దేరావుగా!' అడిగిందతని తల్లి

'ఓ అరగంట బస్‌కోసం వెయిట్‌చేసాను. రాలేదు, సరేనని ఆటో ఎక్కేసాను. మధ్యలో ఏదో యాక్సిడెంటయి ట్రాఫిక్ జామ్ అయిపోయింది. ట్రాఫిక్ క్లియరయిం తర్వాత, ఆటోవాడు తొందరగానే పోనిచ్చాడు. సరిగ్గానేను స్టేషనులోకి వెళ్ళేసరికి బండి ప్లాట్‌ఫాం దాటిపోయింది' వివరించా డతను.

'పోన్లే! వెధవ బండిపోతే పోయింది. రేపూ, ఎల్లుండీ ఉండి, ఏకంగా ఆదివారం రాత్రికి వెడుదువు గానిలే! రేపు లీవ్ ఎక్స్‌టెండ్ చేస్తూ ఓ టెలిగ్రామ్ కొట్టేసేయ్.' అంటూ 'ఏమేవ్! అబ్బాయికీ, కోడలుకీ మేడమీద పడక ఏర్పాటుచెయ్' అన్నాడు భార్యతో ప్రకాష్ తండ్రి. ఆయన క్రింద గదుల్లో మిగిలిన వాళ్ళకు పడక ఏర్పాటు చేసే ప్రయత్నంలో నిమగ్నమై పోయాడు.

శ్రీలక్ష్మి అతన్ని చూసి చిరునవ్వు నవ్వింది.

అతనామె చేతిని గిల్లుతూ అన్నాడు ఎవరికీ వినపడకుండా, కాసేపాగు, నీపని చెప్తాను.

ఓ పావుగంట తర్వాత మేడపై వెన్నెల కాంతిలో తెల్లచీరలో శ్రీలక్ష్మి, ఆమె ప్రక్కన తెల్లలుంగీ, బనీనుతో ప్రకాష్ ఒకరి కళ్ళల్లోకి మరొకరు చూసుకుంటూ పడుకుని ఉన్నారు.

'నీకో విషయం చెప్పనా'

'చెప్పండి' అతనికి దగ్గరగా జరుగుతూ అందామె

'ట్రైను దాటిపోలేదు. నేనే కావాలని వచ్చేసాను' అన్నాడతను ఆమె చెవిలో గుసగుసగా.

'అమ్మదొంగా!' అందామె అతన్నించి కొద్దిగా ప్రక్కకు జరుగుతూ.

'అవును దొంగనే దోచుకోవటానికి వచ్చాను' అంటూ ఆమెను ఆక్రమించుకో సాగాడతను.

'ఏకాంతవేళా... ఏన్నెల్లో' వాళ్ళిద్దరూ స్వర్గపుటంచుల్లో విహరిస్తున్నారు. నిశ్శబ్దంగా ఉన్న ప్రకృతి మాత్రం వాళ్ళిద్దరి తనువులకీ ఉండుండి చల్లనిగాలి విందుచేస్తోంది. ●

# జోక్స్

## అద్దం ఖరీదు

ఒక లాయర్‌గారి దగ్గరకు ఓ వ్యక్తి వచ్చాడు. వచ్చిరాగానే "సార్ సార్ మా యింట్లో ఎవరో పొరుగింటి పిల్లాడు మా పెద్ద అద్దం పగులకొట్టాడు. ఆ అబ్బాయికి నష్టపరిహారం ఏంవిధించాలో నాకు ఏం తోచట్లేదు కావున మీరు దయతలచి నాకు ఏం చేయాలో ఓ సలహా ఇవ్వరూ" అని అడిగాడు.



"దానికేముందయ్యా నువ్వు ఆ పిల్లాడి తండ్రి దగ్గరికెళ్ళి ఆ అద్దం ఖరీదు 30 రూ. మర్యాదగా ఇమ్మంటే సరి ఇవ్వకపోతే దీనిమీద ఓ కేసు బనాయించేద్దాం ఏం అంటూ" సలహా ఇచ్చాడు.

"అంతేనంటారా సార్ అయితే మర్యాదగా జేబులోంచి 30 రూ. తీసి ఇవ్వండి. మా అద్దం పగులకొట్టింది మీ అబ్బాయే" అడిగాడు ఆ వ్యక్తి.

"అలాగానండి అయితే మా అబ్బాయి పగులకొట్టిన అద్దం 30 రూ. పోనూ మిగతా 20 రూ. మర్యాదగా ఇలా ఇచ్చెళ్ళవయ్యా ఎందుకంటే నీకిచ్చిన నా సలహా ఖరీదు 50 రూ. అర్ధమైందా" అడిగాడు లాయర్.

సరితా (రాజారావ్ పల్లె)



## ధర్మసందేహం

కాలేజ్‌లో తెలుగు సార్ పాఠంచెప్పి ఏమైనా సందేహాలుంటే అడగండి బాబు! అన్నాడు.

ఒకతను లేచి "మరేంలేదు సార్ శ్రీనివాస థియేటర్‌లో ఈ రోజు నుండీ మొదలు చిరంజీవి సినిమా... మరి మేము మీ ఈ పీరియడ్ అయిపోయిన తర్వాత వెళ్ళితే మాకు టిక్కెట్లు దొరుకుతాయంటారా అంటూ తన ధర్మసందేహం తెలిపాడు ఆ స్టూడెంట్.

సరిత (రాజారావ్ పల్లె)

శైలకుమార్ సీరియల్

# సర్పవ్యూహం